పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 14, 2018.

జిల్లా లో మంజూరు చేసిన రెవెన్యూ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్ కోర్టు హాలు నుండి ఆర్‌డిఓ లు, తాహసిల్థార్లు, సంబంధిత ఇంజనీర్లతో రెవెన్యూ భవన నిర్మాణ పనులు, క్రీడామైదానాలు ఏర్పాట్లపై కలెక్టరు మండల వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూ భవన నిర్మాణపనులు ఈ నెలాఖరు నాటికి తప్పని సరిగా ప్రారంభించాలన్నారు. ఆర్‌డిఓ కార్యాలయాలు పెద్దాపురం, చింతూరు 2, తాహసిల్థారు కార్యాలయాలు 17భవనాలు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, కాంట్రాక్టర్లను సమీక్ష చేస్తామని వారిని పిలవాలని కలెక్టరు చెప్పారు. పెద్దాపురం ఆర్‌డిఓ ఈ వారంలో పనులుప్రారంభిస్తామని కలెక్టరుకు తెలుపగా వెంటనే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టరును వెంటనే పనులు ప్రారంభించుటకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టరు ఆదేశించారు. ఆర్ అండ్ బి ఇంజనీర్లు టెండర్లు పిలిచి ఫైనలైజ్ చేసి పనులు వెంటనే ప్రారంభించాలని వీటిలో జాప్యం జరిగితే సహించేది లేదని కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేసారు. తాహసిల్థార్ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఇ.ఇని కలెక్టరు ఆదేశించారు. తాహసిల్థారు వీడియో కాన్ఫరెన్స్‌కు సకాలంలో హాజరై అటెండెన్స్ ఇవ్వాలని హాజరు కాని తాహసిల్థార్లకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని కలెక్టరు డిఆర్‌ఓను ఆదేశించారు. మూడు సార్లు షోకాజ్ నోటీసు ఇచ్చిన తాహసిల్థార్లను సస్పెండ్ చేయాలని జె.సికి కలెక్టరు సూచించారు. మామిడికుదురు తాహసిల్థారు కార్యాలయ భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సోషల్ వెల్ఫేర్ ఇ.ఇ ని ఆదేశిస్తూ సంబంధిత తాహసిల్థార్లలతో సమన్వయం చేసి పనులు త్వరితగతిన ప్రారంభం చేయాలన్నారు. గొల్లప్రోలు తాహసిల్థారు భవన స్థలానికి సంబంధించి తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టరుకు కలెక్టరు సూచించారు. టెండర్లు ఖరారైన పెద్దాపురం ఆర్‌డిఓ, మండపేట, జగ్గంపేట తాహసిల్థార్ భవనాలను వెంటనే వేరే భవనాలకు మార్చి నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. క్రీడా వికాస కేంద్రాలకు సంబంధించి టెండర్లు ఖరారైన వాటికి ఏజెన్సీని పిలిచి 3రోజుల్లో పనులు ప్రారంభించాలన్నారు. వర్షాలు రాకముందే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కలెక్టరు డిఆర్‌డిఏ పిడిని ఆదేశించారు. ద్రాక్షారామ క్రీడా వికాస కేంద్రంకు స్థలం గుర్తించి వెంటనే అందజేయాలని రామచంద్రాపురం ఆర్‌డిఓకు కలెక్టరు సూచించగా స్థలం గుర్తించామని, వెంటనే అందజేస్తామని ఆర్‌డిఓ తెలిపారు. గ్రామాల్లో వేసవి దృష్ట్యా నీటి ట్యాంకులు అన్ని నింపి ఉంచాలని కలెక్టరు ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఇ ని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 64 ట్యాంకులకు గాను 30ట్యాంకులు పూర్తిగా నింపి ఉంచామని 31 ట్యాంకులు 90శాతం నింపామని, 3ట్యాంకులైన రామేశ్వరం, బైరవపాలెం, కొమరగిరిపట్నంలో 45శాతం నీటితో నింపామని, మార్చి 31 నాటికి నూరు శాతం నీటితో నింపి ఉంచుతామని ఎస్.ఇ ఆర్ డబ్ల్యూఎస్ కలెక్టరుకు తెలిపారు.

డెల్టా మోడ్రనైజేషన్ పనులు వెంటనే చేపట్టాలి - కలెక్టరుః-

డెల్టా మోడ్రనైజేషన్ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికార్లను ఆదేశించారు. ఇరిగేషన్‌కు సంబంధించి 345 కోట్లతో 2152 పనులను వెంటనే ప్రారంభించి జూన్ 10 లోగా పూర్తి చేయాలన్నారు. నీరు - చెట్టు స్పిల్ ఓవర్ పనులు 216కు గాను 35.86 కోట్లు, కొత్త ప్రతిపాదనలు 124.83 కోట్లతో 1560 పనులు, డెల్టా మోడర్నైజేషన్ 376 పనులకు 185 కోట్ల రూపాయాలు మంజూరు చేసామని వీటిని సత్వరం ప్రారంభించి పూర్తి చేయాలని ఇందులో ఎటువంటి జాప్యముండకూడదన్నారు. ఇరిగేషన్ ఇ.ఇ మాట్లాడుతూ ఇప్పటికే పనులు ప్రారంభించామని 4 కోట్ల రూపాయలతో 27 పనులు జరుగుతున్నాయని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ నీరు విడుదల చేయాలని కలెక్టరు ఇరిగేషన్ ఇంజనీర్లకు ఆదేశించారు. సీలేరు నుంచి నీటిని తీసుకొని నెలాఖరు నాటికి ఏ విధమైన ఇబ్బంది లేకుండ తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఇబ్బందిలేకుండ నీరు సరఫరా చేయాలని కలెక్టరు చెప్పారు. ఇరిగేషన్ ఇ.ఇ మాట్లాడుతూ సీలేరు నుండి 8వేల క్యూసెక్కుల నీటిని తీసుకొని రెండు జిల్లాలకు సరఫరా చేస్తామన్నారు. ఏలేరు సిష్టంలో ఏ విధమైన ఇబ్బంది లేదని ఇ.ఇ కలెక్టరుకు తెలిపారు.

కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైను ఏర్పాటు లో భాగంగా భూసేకరణ పనులు వేగవంతం చేయాలని గూడిమెల్లంక, పాశర్లపూడి, పేరూరు, దిండి గ్రామాల ద్వారా ఏర్పడే రైల్వే లైను ఎలైన్‌మెంటు సందర్భంగా ఇళ్లు, భూములు కోల్పోయే నిర్వాసితులకు పునరావాసం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టరు అమలాపురం ఆర్‌డిఓను ఆదేశించారు. వీరికి 2013 భూసేకరణ మరియు ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం పునరావాసం ప్యాకేజి చెల్లించడానికి జాబితా సిద్ధ చేయాలని కలెక్టరు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎ.మల్లిఖార్జున, జెసి-2 జె.రాధాకృష్ణమూర్తి, ఇన్ ఛార్జి డిఆర్ఓ ఎం.జ్యోతి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ ఎం.రాజేశ్వరరావు, డిఆర్‌డిఏ పి.డి ఎస్.మల్లిబాబు, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, పంచాయితీ రాజ్ ఇంజనీర్లు, సోషల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ఇఇ ప్రతాప్ రెడ్డి కలెక్టరేట్ ఎ.ఓ.జి.భీమారావు, సబ్ కలెక్టర్లు, ఆర్‌డిఓలు, తాహసిల్థార్లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)